# గుంటూరు వార్త



## 'స్పందన'లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ

గుంటూరు, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: అధికారులు 'స్పందన' ఫిర్యాదుల పరిష్కారంపై సరైన రీతిలో పరిశీలించి సక్రమంగా ఎండార్స్‌మెంట్ పంపినట్లయితే పిటిషన్లు రీఓపెన్ అయ్యే ఆస్కారం లేదని జెసి జి.రాజకుమారి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్‌శంకర్ సమావేశ మందిరంలోనిర్వహించిన స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జెసితోపాటు అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు మోవిడి వాణి, సాయిశ్రీ, గుంటూరు ఆర్డీఒ ప్రభాకర్‌రెడ్డి, జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 249 అర్జీలను స్వీకరించారు. అనంతరం జెసి రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం, స్పందనే కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా నాణ్యతా, గుణాత్మకంగా పరిష్కరించాలని ఆదేశించారు. డిఆర్డీఏ, డ్వామా, మెప్మా పీడీలు హరిహరనాధ , యుగంధర్‌కుమార్, వెంకట నారాయణ, సంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ గుర్రం బ్రహ్మయ్య, జిల్లా పంచాయతీ అధికారి కేశవరెడ్డి, ఐసిడిఎస్ పీడీ మనోరంజని, డిఇఒ శైలజ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## 'తూర్పు' ఎమ్మెల్యే అవినీతి

### -తెదేపా నేతల ధ్వజం: జిఎంసి కార్యాలయం ముట్టడి

గుంటూరు, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు తూర్పు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే ముస్తఫా చేతగానితనం, అవినీతితో నియోజకవర్గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని 'తూరు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ ఆరోపించారు.. ఈమేరకు సోమవారం గుంటూరు కార్పొరేషన్‌కార్యాలయానికి ముట్టడిచేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే ముస్తఫా అవినీతి అనకొండగా మారిందని ధ్వజమెత్తారు.. ప్రతి కాంట్రాక్టర్ వద్ద ఎమ్మెల్యే 6శాతం కమిషన్ డిమాండ్ చేసి, కాంట్రాక్టర్లను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తన అనూయాయులకు, కుటుంబ సభ్యుల పేర్లతో కాంట్రాక్టు తీసుకుని, నాసిరకం పనులు చేపట్టారని విమర్శించారు.పాలక వర్గం ఏర్పడిన తర్వాత అధికారపక్షంలో వాటాల పంపకాల్లో గొడవులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రజల అవసరాలను ఎమ్మెల్యే పక్కనపెట్టి దోచుకోవటానికి తెరతీశారని దుయ్యట్టారు. ఎన్నికలు తరుణం సమీపించటంతో ఇపుడు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. గడచిన నాలుగేళ్లలో ఏ అభివృద్ధిపై దృష్టిపెట్టకుండా అక్రమ అవినీతి సంపాదనకు పాల్పడుతున్నారని నజీర్ ఆరోపించారు. ఈసందర్భంగా కార్పొరేషన్‌కార్యాలయం మెట్లపై కూర్చుని పార్టీ నేతలో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్, పోతురాజు సమత, దేగలప్రభార్, చిట్టిబాబు, ఎస్ఎం మజహార్, పఠాన్ జమీర్,వేములకొండ శ్రీనివాస్, శ్రీనునాయక్, సొపాటి రత్నం,గుడిపల్లి వాణి, ముప్వా శైలజ, పాశ్యం ఉమా, వాణిచౌదరి, మహంకాళి నర్సింహారావు, యర్రగొపు నాగేశ్వరరావు, నవీన్, షేక్ రబ్బానీ, అఫ్రోజ్, కొండేపి శేఖర్,సలీమ సూరే శ్రీను, మారసు మురళి, పద్మావతి, షేక్ కరిముల్లా,వహీద్, బ్రహ్మాసాని శ్రీను, చల్లగుండ్ల కోటేశ్వరరావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజం యువత వలనే సాధ్యం

### - యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి సమాజం గర్వించే వ్యక్తిగా ఉన్నత స్థానాలు అధిరోహించాలి

**బాపట్ల. జూన్26, ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత సమాజం యువత వలనే సాధ్యమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక సూర్యకాళీ కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక ధినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్,సెబ్ అధికారుల అధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత సమాజంల మాదక ద్రవ్యాల వినియోగం అనేది ప్రపంచ దేశాలకు తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాలకు అకర్షితులవుతున్న వారిలో ఎక్కువగా యువత,విద్యార్థులే ఉన్నారన్నారు. డ్రగ్స్‌ను విక్రయించే వారుకూడా వీరిని లక్ష్యంగా చేసుకుని వారి స్వార్ధపరమైన కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉంటారన్నారు. ఒకసారి డ్రగ్స్‌ను వాడటం ప్రారంబిస్తే అ మురికి కూపంలో కూరుకు పోవడం తప్ప బయటకు రావడం కష్టమవుతుందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి సమాజం గుర్తించే విధంగా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి తల్లి దండ్రుల అశయాలను అకాంక్షలను నెరవేరుస్తూ విద్య విలువలు నెర్పించిన ఉపాధ్యాయులు గర్వపడే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.గడిచిన 6 నెలల కాలంలో గంజాయి సంబందించి29 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి కేసులో నలుగురి పై పిడి యాక్ట్ అమలు చేశామన్నారు గంజాయి కట్టడి పై ప్రత్యేక దృష్టి సారించి గడిచిన ఆరు నెలల కాలంలో గంజాయి అక్రమ రవాణా,విక్రయాలు చేస్తున్న వారిపై 29 కేసులు నమోదు చేసి 126 మంది ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. గంజాయి కేసులలో ముద్దాయిలుగా ఉండి ప్రవర్తనలో మార్పు లేని 4 గరురు వ్యక్తులపై పిడి యాక్టు ప్రయోగించామనా న్నరు. జిల్లాలో మాదకద్రవ్యాలు పూర్తి స్థాయిలో కట్టడి చేసి యువతను మాదక ద్రవ్యాల జోలికి వెల్లకుండా వారికి అవగాహన కల్పించడానికి సంకల్ప ం కార్యక్రమాన్ని ప్రారంబించి జిల్లా వ్యాప్తంగా సుమారు 27 కళాశాలల్లో చెపట్టామన్నారు. ఈ సంకల్పం కార్యక్రమంలో డ్రగ్స్ తీసుకో వడం వలన కలిగే అనర్థాలను తెలియజేస్తూ పలు విడియోలు,పిపిటిల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ,విద్యార్థుల చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని డ్రగ్స్ ను దరి చేరనీయమని ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోమని డ్రగ్స్‌లేని సమాజాన్ని స్థాపిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించామన్నారు. డ్రగ్స్ కు సంబందించిన సమాచారం అందించటం కోసం కళాశాలలో డ్రగ్స్ బాక్స్ ఏర్పాటు చేసి ఈ డ్రగ్స్ బాక్స్‌లో ఎవరైనా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ,ఇతర కళాశాల సిబ్బంది డ్రగ్స్ పై వారికి ఉన్న సమాచారం రాసి అ డ్రగ్స్‌బాక్స్‌లో వేస్తే దాని పై కళాశాల యాజమాన్యం తగు చర్యలు తీసుకో వడానికి పోలీసు సమాకారం అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,బాపట్ల డిఎస్పీ వెంకటేశ్వర్లు,ఎస్ఇబ్‌ఎ ఇ.ఎస్ నరసింహారావు,బిఈసి కళాశాల ప్రిన్సిపల్ నిరంజన్‌బాబు,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్,పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



## సంచలనాలకోసం మా నేతలను విమర్శిస్తే సహించేది లేదు

### -దర్శకుడు రాంగోపాల్‌వర్మకు రాధాకృష్ణ హెచ్చరిక

**చిలకలూరిపేటటౌన్, జూన్26, ప్రభాతవార్త:**
సెన్సేషన్ కోసం మా జాతీయ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మకు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, చిలకలూరిపేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వ్యూహం చిత్రం ద్వారా జగన్‌రెడ్డికి మేలు చేయాలని, ప్రతిపక్షాలపై బురద చల్లాలని కు ట్రలు పన్నితే ప్రజా ప్రతిఘటన ఎదుర్కోనవలసి వస్తుందని రాధాకృష్ణ తెలిపారు. రాష్ట్ర రాజకీయాలలో సెన్సేషన్ సృష్టించడంకోసం విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని అన్నారు. ఫిలిం సెన్సార్ బోర్డువారు కూడా రామ్‌గోపాల్‌వర్మ చిత్రాల ద్వారా సమాజంలో రేకెత్తుతున్న అశాంతిని, ఆందోళలను, అలజడులను దృష్టిలో ఉంచుకొని ఆయన చిత్రాలకు ప్రదర్శన అనుమతులు నిరాకరించాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## మంచినీటి చెరువును పరిశీలించిన చైర్మన్ రఫాని

**చిలకలూరిపేట, జూన్26, ప్రభాతవార్త:**
పట్టణ ప్రజలకు మంచినీటిని అందిస్తున్న 52ఎకరాలు మంచినీటి చెరువుకు గత కొద్ది రోజులుగా సాగర్‌జలాలు వస్తున్నాయి. కాగా సోమవారం మంచినీటి చెరువు వద్ద సాగర్ జలాలను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మారె ్కట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ డిఈ తోట వెంకట రమణ, మున్సిపల్ ఎఈ జ్యోతి, పారిశుధ్య అధికారి ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది పరిశీలించారు.

## యువ న్యాయవాదులకు చేయూత 'వైఎస్సార్ లా నేస్తం'

**గుంటూరు, జూన్26, ప్రభాతవార్త ప్రతినిధి:** యువ న్యాయవాదులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రాక్టీసు చేయటానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'వైఎస్సార్ లా నేస్తం' ద్వారా తొలి మూడు సంవత్సరాలు నెలకు రూ.5వేలు స్టైఫెండ్ అందిస్తూ అండగా ఉంటున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం తాడేపల్లి సిఎంక్యాంపు కార్యాలయం నుంచి సిఎం జగన్ యువ న్యాయవాదులకు 2023-24 సంవత్సరానికి మొదటి విడత వైఎస్సార్ లా నేస్తం నిధులను వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 2,677 మంది జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో నెలకు రూ.5వేలు స్టైఫండ్‌చొప్పున ఫిబ్రవరి 2023 - జూన్ 2023 ( 5 నెలలకు ) ఒక్కొకకరికి రూ.25వేలు ఇస్తూ మొత్తం రూ,6,12,65,000లను కా ్యంపు కార్యాలయంలో కంప్యూటర్ బటన్ నొక్కి సిఎం జగన్ జమచేశారు.. ఈ కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిలా ్ల కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి,రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, మురుగుడు హనుమంతరావు, ఎమె ్మల్యేలు ముస్తఫా, మద్దాలి గిరిధరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు సహాయ కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్ పఠాన్, జిడిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. జిల్లాలోఅర్హులైన 235 మంది జూనియర్ న్యాయవాదులకు మంజూరు చేసిన రూ.70,20,000 చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. గుంటూరు బార్ అసోసియేషన్‌లో ప్రాక్టీసు చేస్తున్న యువ న్యాయవాది రత్నకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల ఆనంద్, జడ్పీ సిఇఒ మోహనరావు, జిల్లా సాంఘిక సంక్షేమశాక ఉప సంచాలకులు మధుసూదనరావు, యువన్యాయవాదులు పాల్గొన్నారు.



## గిరిజనుల కోసం వైకాపా గొప్పప్రణాళిక

### -మంత్రి విడదల రజనీ

**చిలకలూరిపేట, జూన్26, ప్రభాతవార:** సికిల్ సెల్ కట్టడికి మహాయజ్ఞం మొదలైందని, గిరిజనుల కోసం జగనన్న గొప్ప ప్రణాళిక చేపట్టి గొప్ప యజ్ఞానికి తెరలేపారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో సికిల్‌సెల్ ఉచిత పరీక్షల నిర్ధా రణ కేంద్రాన్ని మంత్రి విడదల రజనీ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల మందికి సికిల్‌సెల్ రోగ నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వం ఉచితంగా చేపట్టేలా చర్యలు తీసుకున్నామన్నారు. తొలి దశలో భాగంగా ఈ ఏడాదికి 8.5లక్షల మందికి పరీక్షలు చేస్తారని తెలిపారు. వచ్చే మూడేళ్లలో అందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. రోగం నిర్ధారణ అయినవారికి ఉచితంగా వైద్యసేవలు అందించడంతోపాటు, భావితరాలకు ఈ వ్యాధి రాకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో 1800మంది సికిల్‌సెల్ బాధితులు ఉంటే వారందరికీ జగనన్న ఏకంగా నెలకు రూ10వేలు ఫించన్ అందచేస్తున్నారని మంత్రి రజనీ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యంటి కృష్ణబాబు, ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ కమీషనర్ వెంకటేశ్వర్లు, పలువురు ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తున్న వైకాపా ప్రభుత్వం:'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట, జూన్26, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం రైతులను అన్నివిధాల మోసం చేసు ్తందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పులా ్లరావు విమర్శించారు. సోమవారం నరసరావుపేటలో చైతన్య రధయాత్రలో పాల్గొని భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం గురించి వివరించారు. టిడిపి కార్యాలయం నుంచి మార్కెట్ యార్డ్ వరకు చైతన్యరధయాత్ర నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌లో టిడిపి పాలనలో చేసిన అభివృద్ధి పనులపై వైసిపి ప్రభుత్వానికి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. రైతలు ప్రభుత్వం తెస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక వైసిపి రైతులను, ప్రజలను మోసం చేసిందని ప్రత్తిపాటి అన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో తాను మ ంత్రిగా ఉన్న సమయంలో నరసరావుపేట మార్కెట్ యార్డ్‌లో శీతల గిడ్డంగి నిర్మాణానికి రూ6కోట్లు నిధులు మంజూరు చేసి పనులు కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కానీ వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆ గిడ్డంగి నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి పట్టణాలలో శీతల గిడ్డంగులను పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉన్నందునే నిర్మాణాలు పూర్తిచేయలేకపోయిందని ప్రత్తిపాటి తెలిపారు.అమృత పధకం క్రింద సురక్షిత త్రాగునీటి పథకాల కోసం కేంద్ర ప్రభుత్వం రూ 34కోట్లు మంజూరు చేస్తే ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి కూడా పూర్తిచేసి అందుబాటులోకి తేలేకపోయారని ప్రత్తిపాటి విమర్శించారు.



## అనారోగ్యంతో అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూన్ 26 ప్రభాతవార్తః** అనారోగ్య కారణాలతో ఎవరై అధైర్య పడొద్దని.. అండగా ఉంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదవారు అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం సహాయనిధి కింద నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఈ నగదుతో అనారోగ్యం నయం చేయించుకోవచ్చన్నారు. పట్టణానికి ఇరువురు అనారోగ్య కారణాలతో సీఎం నగదుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మహంకాళి మల్లీశ్వరికి రూ. 65 వేలు, శ్యామల రామకృష్ణారెడ్డికి రూ. 1.30 లక్షలు మంజూరయ్యాయి. ఈ నగదును ఎమ్మెల్యే పీఆర్కే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.



## రైతుల సమస్యలను పరిష్కరించాలి

### మంత్రి గోవర్ధనరెడ్డికి వినతిపత్రం అందించిన సాయిమార్కొండారెడ్డి

**మాచర్ల, జూన్ 26 ప్రభాతవార్తః** జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ శాఖా మంత్రి గోవర్ధనరెడ్డికి సోమవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి వినతిపత్రం అందించారు. సెక్రటేరియట్‌లో జరిగిన 24 జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ల సమావేశంలో సాయిమార్కొండారెడ్డి పాల్గొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రికి వివరించి వినతిపత్రం అందించారు.

## తిరునాళ్ళ ఏర్పాట్లు పరిశీలన

**వినుకొండ, జూన్26, ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఈ నెల 29న కొండపై రామలింగేశ్వరస్వామి తిరునాళ్ళ ఘనంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార ్జనరావు, జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, రెవిన్యూ అధికారులతో కలసి కొండపై తిరునాళ్ళ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అఖండ జ్యోతి ప్రజ్వలన స్థలాన్ని సందర్శించారు. తిరునాళ్ళ సందర్భంగా కొండపైకి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్, ఎస్పీలు తెలిపారు.

## కొనసాగుతున్న రవాణాశాఖ తనిఖీలు

### 10బస్సులపై కేసుల నమోదు:ఉప రవాణా కమిషనర్

గుంటూరు, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా వ్యాప్తంగా రవాణాశాఖ వాహన తనిఖీ అధికారులు, స్కూలు, కాలేజీ బస్సులపై సోమవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. 10 బస్సులపై కేసులు నమోదుచేశారు. యూనిఫామ్ లేకుండా తిరుగుతున్న స్కూల్ బస్సుడ్రైవర్లపై 4కేసులు నమోదుచేశారు. అగ్నిమాపక పరికరంలేకుండా తిరుగుతున్న స్కూల్ బస్సులపై 5 కేసులు, వాహనానికి సంబంధించి సరైన పత్రాలు లేని బస్సులపై 3కేసులు, పర్మిట్ లేకుండా ఉన్న ఒక బస్సుతోపాటు, పన్నుచెల్లించకుండా ఉన్న మరోబస్సుపై కేసు నమోదుచేశారు. స్కూల్‌బస్సులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిత్యం కొనసాగుతాయని ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం ప్రకటన చేశారు.

## నందివెలుగులో గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, జూన్ 26, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవుతున్న తీరును ప్రతి గడపకు వెళ్లి తెలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని నందివెలుగు గ్రామంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలోని జడ్‌పి పాఠశాల సమీపంలో గల ఎస్టీ కాలనీ నుండి ప్రారంభమైన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరవు, గ్రామ సర్పంచ్ దూళిపాళ పవన్‌కుమార్, గ్రామ ఎంపీటీసి2 షేక్ సిలార్ జాని, పలువురు వైసిపి నాయకులు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబంలో ప్రభుత్వం ద్వారా లభిస్తున్న సంక్షేమ ఫలాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పలు సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యేలా నిధులు విడుదల చేయడం ద్వారా పారదర్శకతను చాటుకుంటున్నామని అన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకుండా సంక్షేమ ఫలాలు అందేలా చూడటంతో పాటు పలు ప్రభుత్వ సర్టిఫికేట్లను నేరుగా ఇంటి వంద పొందే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ఎంత యాగిచేసినా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ఒడిదుడుకులను అధిగమిస్తూ సంక్షేమ ఫలాలకు తగు ప్రాధాన్యం ఇస్తున్నారని కరోనా సమయంలో కూడా సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు గ్రామ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బస్సుయాత్ర

### - పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు

నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మేనిఫెస్టో బస్సుయాత్రను సోమవారం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజా, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, నల్లపాటి రాము, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జెఎన్‌టియు కళాశాల వద్ద నుండి ప్రారంభమైన బస్సుయాత్ర కోటప్పకొండ, ఇస్సపాలెం, ములకలూరు మీదుగా కొనసాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్సుయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు టిడ్కో ఇళ్ళను, మైనింగ్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల కోసం చంద్రబాబు 1506 ఇళ్ళు నిర్మిస్తే పది శాతం పనులు పూర్తి చేసి లబ్దిదారులకు నేటికీ ఇవ్వలేకపోయారన్నారు. అదే విధంగా మైనింగ్‌లో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. మద్యపాన నిషేధం కనిపించడం లేదని, బెల్టుషాపులు గల్లీకి ఒకటి దర్శనమిస్తున్నాయన్నారు. జిల్లా అధికారులు అక్రమాలను పట్టించుకోవడం లేదన్నారు. టిడిపి హయాంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. నాలుగేళ్ళ వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని, ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తారన్నారు. అన్ని వర్గాలకు మంచి చేసేటువంటి వివిధ పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందన్నారు. అధికారపార్టీ నాయకులకు మేనిఫెస్టో ప్రకటనతో ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవ చేశారు. ఖచ్చితంగా అధికారంలోకి రాగానే అక్రమాలను బయటపెడతామని, ఎవరిని వదిలిపెట్టబోమని ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు హెచ్చరించారు.



## జనసేన పార్టీ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుంది

**నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త :** పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని కాపు సంఘం నాయకులు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు జివిఎస్ ప్రసాద్, అద్దెపల్లి ఆనంద్‌బాబు, గోవిందరావు, గుప్తా శ్రీకాంత్, అచ్చుల సాంబశివరావు, ఎం రామారావు, కె రాముడు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాపు నాయకులు ముద్రగడ్డ పద్మానాభం తమ పార్టీ ఆధినేత పవన్ కళ్యాణ్‌కు లేఖ రాయటాన్ని వారు ఖండించారు. ఆయన ఒక్కరే కులంలో నాయకునిగా ఉంటానుఅంటే కుదరే వ్యవహారం కాదన్నారు. కాపుల కోసం ముద్రగడ్డ చేసింది ఏమీ లేదని విమర్శించారు. కాపులకు అన్యాయం జరిగితే ఎందుకు ఏనాడు స్పందించలేదని వారు ప్రశ్నించారు. వారాహి యాత్ర విజయవంతంగా పవన్‌కళ్యాణ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అధికార పార్టీకి తమకులాన్ని అమ్ముకునే పరిస్థితిలో ముద్రగడ్డ ఉన్నారని వారు ఆరోపించారు. ప్రజల కోసం నిర్వహిస్తున్న వారాహి యాత్రను, పార్టీ ఆధినేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తే ఊరుకోనేది లేదని ఈ సందర్భంగా కాపు సామాజికవర్గ నాయకులు హెచ్చరించారు.



## జగనన్న సురక్షా కార్యక్రమంపై అవగాహన సదస్సు

**వినుకొండ, జూన్26, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం సీఎం జగనన్నకు రెండు కళ్ళు వంటివని, జవాబుదారీతనం, అభివృద్ధికి నూతన నిర్వచనం జగనన్న సురక్ష కార్యక్రమం అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు జగనన్న సురక్షా కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమె ్మల్యే మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకులు, ఐదు మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ జగనన్న సురక్షా కార్యక్రమం ద్వారా అర్హులై ఉండి సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందని వారిని గుర్తించి వారికి పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. 11 రకాల సర్టిఫికెట్లును ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. జులై 1 నుంచి కా ్యంపులు నిర్వహించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## వాగ్దానాల అమలుకు నిధులు ఇవ్వండి

### - సీఎంను కోరిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, జూన్ 26, ప్రభాతవార్త:**
పొన్నూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 2014ఎన్నికల ప్రచార కార్యక్రమంలో హామీలు ఇవ్వడం జరిగిందని, వాటిని నెరవేర్చేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కోరారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా పొన్నూరు నియోజకవర్గంలో దశాబ్దాల నుంచి అమలు కాని రోడ్ల విస్తరణ కార్యక్రమం, ఆటోనగర్, చేబ్రోలు వంతెన ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, వాటిని పూర్తి చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తే ఈ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వంపై నమ్మకంతోనే ఓట్లు వేసి గెలిపించారన్న విషయాన్ని ఎమ్మెల్యే కిలారి సీఎం జగన్‌కు చెప్పారు. అందుకు స్పందించిన జగన్ సమస్యల పరిష్కారానికి నిధులు తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే వెంట పెదకాకాని ఎంపిపి తుల్లిమిల్లి శ్రీనివాస్, జీడీసిఎమ్మెస్ డైరెక్టర్ కుర్రా పాములు, జెసీఎస్ కన్వీనర్ మురళీధర్‌రెడ్డి ఉన్నారు.

## కొత్త డోర్ నెంబర్ ప్రకారం ఓటర్‌ల జాబితా ప్రచురించాలి

- డిఆర్ఓకు టిడిపి నేతల వినతి



**ఒంగోలు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలో కొత్త డోర్ నెంబర్ ప్రకారం ఓటర్‌ల జాబితా ప్రచురించాలని కోరుతూ టిడిపినేతలు స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఇళ్లకు గెజిట్ నోటిఫికేషన్ మేరకు కొత్త డోర్ నెంబర్ ప్రకారం ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిఆర్‌ఓను కలిసిన వారిలో నగర టిడిపి అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కార్పొరేటర్‌లు దాసర్ల వెంకట రమణయ్య, గుట్లపల్లి మస్తానమ్మ, సంద్రపాటి ఒర్డ్స్ వర్త్, తిప్పరమల్లి రవితేజ, పలువురు పార్టీ నేతలు ఉన్నారు.

## మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి



**ఒంగోలు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త**

మత్తు పదార్ధాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో, గ్రో స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేతు ప్రాజెక్టు ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్ధాలు సేవించినా, కలిగి ఉన్నా ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం శిక్షలు ఎదుర్కోక తప్పదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని గుర్తెరిగి మంచి ఆహార అలవాట్లతో ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డేవిడ్‌రాజు, గ్రో ప్రోగ్రాం ఆఫీసర్ బాషా, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వుల పట్ల ఆపస్ హర్షం

**ఒంగోలు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త**

ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ శ్రావణ్‌కుమార్, ఎస్ బాలాజీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రతినెల మూడవ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, హెచ్ఓడి కార్యాలయంలో వినతులు సమర్పిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల విద్యకు నష్టం చేస్తారా - పిడిఎస్‌యు ఆగ్రహం



**ఒంగోలు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు నష్టం చేస్తుందంటూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో జీఓ నెం.84, 85, 117 తీసుకొచ్చి ప్రాథమిక విద్యకు నష్టం చేశారని, జాతీయ విద్యా విధానాన్ని బలవంతంగా అమలు చేస్తూ 3, 4, 5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేశారన్నారు. 50శాతం ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యం లేదని, ఆంక్షలు పెట్టి విద్యార్థులందరికీ అమ్మఒడి అందకుండా చేశారన్నారు. టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే డిఎస్‌సి ప్రకటించలేదని, అవినీతి బైజూస్‌తో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సిందేనన్నారు.

## జగనన్న నివేశన స్థలాలు మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్‌కు గుండ్లాపల్లి వాసుల వినతి

**ఒంగోలు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త**

జగనన్న నివేశన స్థలాలు మంజూరు చేయాలని మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రామంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి పేదలు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రెండేళ్ళ క్రితం 136మందిని అర్హులుగా గుర్తించి 76 మందికి మాత్రమే నివేశన స్థలాలుమంజూరు చేశారని, పలుమార్లు తహశీల్దార్‌కు చెప్పుకున్నా పట్టించుకోలేదని, న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

## పోలీసు స్పందన కార్యక్రమానికి 107 ఫిర్యాదులు



**ఒంగోలు క్రైమ్, జూన్ 26, ప్రభాతవార్త**

ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు వారి యొక్క ఫిర్యాదుల గురించి స్వేచ్ఛగా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుల యొక్క పూర్వపరాలు సవివరంగా అడిగి తెలుసుకొని, వారి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులతో ఎస్పీ ఫోన్ ద్వారా మాట్లాడి, ఆయా ఫిర్యాదులపై చట్టప్రకారం వెంటనే విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కే.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామి ఒడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్‌బీ డీఎస్పీ మరియదాసు, ఐసీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.


## నగరంలో శానిటరి పనులను పరిశీలించిన కమీషనర్



**ఒంగోలు కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త**

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ సోమవారం పొనుగుపాటి కాలనీలో జరుగుతున్న శానిటరీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు డాన్ బాస్కో స్కూల్ వారు వారి యొక్క వర్షపు మురుగు నీరు పోవుటకు ప్రహరి గోడకి కన్నం వేసి వారి యొక్క ఇండ్ల ముందు ఉన్న కాలువలోకి మళ్లించడం ద్వారా స్కూల్ ఆవరణలో ఉన్న చెత్తా చెదారం మొత్తం కాలువలకు అడ్డం పడి ఆ మురుగు నీరు మొత్తం ఇండ్ల ముందర ఉంటోందని కమీషనర్‌కు తెలిపారు. దీనికి స్పందించిన కమీషనర్ ఆ ప్రాంతానికి వెళ్లి డాన్ బొస్కో స్కూల్ ప్రిన్సిపాల్‌తో మాట్లాడి వెంటనే ప్రహరి గోడకి చేసిన కన్నం పూడ్చివేయమని, స్కూల్ నుంచి వచ్చే మురుగు నీరు పోవడానికి మీరు సొంతంగా స్కూల్‌లో నుంచి స్కూల్ ఎదురుగా ఉన్న పోతురాజు కాలువకి వెళ్లే డ్రైనేజీకి కనెక్ట్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్, నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వినికిడి యంత్రం అందజేసిన వరికూటి



**టంగుటూరు, జూన్ 26, ప్రభాతవార్త**

టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన సంగా వెంకమ్మ భర్త రామకృష్ణయ్య అను వారు చెముడుతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామ పెద్దలు ఆనం సత్యనారాయణరెడ్డి ఈ విషయాన్ని కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి ఈ విషయాన్ని మన్నం వెంకయ్యతో మాట్లాడి ఈ మేరకు శ్రావణ యంత్రం ఇచ్చే విధంగా సూచించారు. ఆ తదుపరి సోమవారం కారుమంచి గ్రామంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ వెంకమ్మకు అశోక్‌బాబు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు ఆనం సత్యనారాయణరెడ్డి, టంగుటూరు మండల మాజీ అధ్యక్షులు రాఘవరెడ్డి, జేఎస్సీ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, మన్నం వెంకయ్య, కోటి, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 30లోపు నిత్యావసర వస్తువుల సరఫరాకు టెండర్లు దాఖలు

**గిద్దలూరు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త**

గిద్దలూరు పి.ఆర్ కాలనీలోని ఏపి గిరిజన సంక్షేమ గురుకుల బాలుర, ఆదర్శ బియిడి కళాశాల పక్కనే ఉన్న బాలికల గురుకుల విద్యాలయాలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేయుటకు టెండర్లను ఈ నెల 30వ తేదీ శుక్రవారం వరకు దాఖలు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. ఈ రెండు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరం (2023-24) కూరగాయాలు, కోడిగుడ్లు, చికెన్, పండ్లు మరియు పాలు సరఫరా చేయుటకు వేర్వేరుగా టెండర్లు దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. టెండరు ఫారాలు స్థానిక గురుకుల పాఠశాలల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ నెల 30వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గం॥లోపు టెండర్లు వేయాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు సెల్: 9490227894ను సంప్రదించాలని కోరారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## జడ్పీటిసిలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జడ్పీఛైర్‌పర్సన్



**ఒంగోలు, ప్రభాతవార్త**

జడ్పీఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జిల్లాలోని జడ్పీటిసిలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా మండలాల్లో సమస్యలు, పనులు, బిల్లుల పెండింగ్ వంటి సమస్యలపై ఆరాతీశారు. ప్రతి సభ్యుడి చెప్పిన సమస్యలను నమోదు చేసుకున్నారు. వీటి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను బూచేపల్లి ఆదేశించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సిఈఓ జాలిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి





- కలెక్టర్ దినేష్‌కుమార్
- కనుమళ్ళలో బాతుహేచరీస్‌ను ప్రారంభించిన సెర్ప్ సీఈఓ ఇంతియాజ్
- పేదలకు స్వేచ్ఛ లభించింది: కొండపి ఇన్‌ఛార్జి వరికూటి







**సింగరాయకొండ, జూన్ 26, ప్రభాతవార్త**

పారిశ్రామికంగా ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలని అందులోనూ వెనుకబడిన తరగతులు, మహిళలు ప్రతి ఒక్క రంగంలోనూ ముందుండాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. సింగరాయకొండ మండలంలోని కనుమళ్ళ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బాతు హేచరీస్ ప్రారంభోత్సవానికి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెర్ప్ సీఈఓ ఇంతియాజ్ ముఖ్య అతిధిగా విచ్చేసి నూతన బాతు హేచరీస్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఇంతియాజ్ మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ నూతన విధానాల ద్వారా వచ్చే లబ్దిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. వెలుగు సంస్థ ద్వారా మహిళలకు ఎన్నో ఆర్థికపరమైన ఉపయోగాలు జరుగుతున్నాయని, నూతన పందాగా చేయూత పథకాన్ని అందిస్తున్నామని, 45 సంవత్సరాలు నిండిన మహిళలకు రూ.75వేల రూపాయల వార్షిక సంవత్సరంలో అందిస్తూ కొత్త బ్యాంకు విధానాల ద్వారా అభివృద్ధి చెందేలా పథకాలు రూపొందించామని తెలిపారు. బ్యాంకులతోనూ పెద్ద పెద్ద కంపెనీలతో ఎంఐఓల ద్వారా పరస్పరం చేదోడు అందిస్తూ మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. అందరిని సమానంగా ఉంచే విధంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ తరగతులు వారిని వారి అవసరాలను గుర్తించి పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా పని చేస్తున్నాయని, ఎరుకల కలానికి చెందిన వారు ఎక్కువ మంది పొలాల్లోని జీవిస్తూ తమ జీవనాన్ని కొనసాగిస్తారని వారికి చేయూత నందించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని, ఆ కుటుంబాలు పారిశ్రామికంగా ఎదగడం వల్ల ఎంతోమేలు జరుగుతుందని, ఆ కుటు బాలు పారిశ్రామికంగా ఎదగడం చూసి అందరూ అదే బాటలో నడవాలని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఇది రెండో కార్యక్రమమని, గతంలో టంగుటూరులో కూడా జరిగిందని, కొండపి నియోజకవర్గంలో వెలుగు సంస్థ అధికారులు కాని ఎంపీడీఓలు కాని, రాజకీయ ప్రతినిధులు వెనుకబడిన తరగతులను అభివృద్ధి చేయడానికి ఎంతో కృషిచేస్తున్నారని అభినందించారు. కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ పేదలకు నిజమైన స్వేచ్ఛ ఈ ప్రభుత్వంలోనే లభించిందని, ప్రతి ఒక్క పేదవానికి సంచార జాతులు వారికి కూడా ఈ ప్రభుత్వం వారి అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తూ అన్ని రకాలుగా ఆదుకుంటుందని దానికి ఉదాహరణ కొండపి నియోజకవర్గంలో బాతులు పెంచుకునే వారికి లక్షల రూపాయలు రుణాలు ఇప్పించి అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. లబ్ధి పొందిన కొంతమందికి కాకుండా ప్రతి ఒక్కరూ ఇదే తరహాలో ముందుకు వచ్చి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను పూర్తిగా వాడుకొని ఎదగాలని తెలిపారు. పేదల కోసం నిత్యం శ్రమపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బాబురావు తహశీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ జమీ ఉల్లా, వెలుగు ప్రతినిధులు, ఎంపీపీ శోభారాణి, వైస్ ఎంపీపీ రవి కుమార్ రెడ్డి, వైసీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విరబూస్తున్న పేదింటి విద్యాకుసుమాలు

- జగనన్న విద్యాకానుకలు, ఆణిముత్యాలకు సర్టిఫికేట్లు అందజేసిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి



**పామూరు టౌన్, జూన్ 26, ప్రభాతవార్త**

నాడు-నేడు పనుల ద్వారా రాష్ట్రంలో విద్యా ఉన్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయలు వ్యయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చివేసి పేదింటి విద్యార్థుల్లో గల ప్రతిభను బహిర్గతం చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మండల అధ్యక్షురాలు గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి ప్రశంసించారు. స్థానిక కేజీబీవీ నందు పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి జగనన్న కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలను విద్యకు కేటాయించి ప్రతి పేదవాడికి విద్యనభ్యసించే హక్కు ప్రభుత్వం కల్పించింద న్నారు. టీడీపీ వారు, పచ్చమీడియా పేదవారికి ఇంగ్లీష్ విద్య అవసరం లేదంటూ ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. ప్రతి పేదవిద్యార్థి ఉన్నత శిఖరాలను అదిరోహించి ఉన్నతమైన కొలువుల్లో స్థిరపడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఒమేగా విద్యా సంస్థ ల అధినేత కల్లూరి రామిరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్‌భాషా, కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, 16వ వార్డుమెంబరు నాయబ్ రసూల్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు

- జిల్లా ఎస్పీ మలికాగర్గ్
- మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోలీసులు, విద్యార్థులతో అవగాహన ర్యాలీ, సదస్సు

**ఒంగోలు క్రైమ్, జూన్ 26, ప్రభాతవార్త**



మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని జిల్లా ఎస్పీ మలికా గర్గ్ అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలు చట్ట పరమైన చర్యలు, శిక్షలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయన ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కళ్యాణ మండపం నందు పోలీసు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో క్విజ్, నారాయణ, హర్షిణి, ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలు, చట్టపరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్, వ్యవసనం నుంచి ఎలా బయటపడాలి, డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఎస్పీ మాట్లాడుతూ కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు మరికొందరు మానసిక ఒత్తిడి, సమస్యలు వలన, విద్యార్థులు, యువత కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదక వాటికి బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన అనారోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పటుబడి పోలీసు రికార్డులో పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్టు, వీసాలు వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్‌పై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సప్‌కు 9121102266కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కర్నూలు రోడ్డు మీదగా మంగమూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి జంక్షన్ వద్ద మానవహారం చేపట్టి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతామని, డ్రగ్స్‌ను దరిచేరనీయమని, డ్రగ్స్‌లేని సమాజాన్ని స్థాపించడంలో తనవంతు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కే.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, ఎస్ఈబీ ఈఎస్ ఏ.ఆవులయ్య, ఒంగోలు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, డీఎస్పీ డీఎస్పీ బి.మరియదాసు, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఎస్ఈబీ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## సిబ్బంది కొరతలో అద్దంకి ఎస్‌హెచ్ఒ

- ఎస్‌హెచ్‌ఒతో సహా పలువురు విఆర్‌కి
- ఉండాల్సిన సిబ్బంది కంటె ఒక వంతు కూడ విధులలో లేని వైనం
- ట్రాఫిక్ చక్రబంధంలో నిత్యము అద్దంకి పట్టణం
- విఆర్‌కి వెళ్ళిన సిబ్బందిపై శాఖపరమైన అంతర్గత దర్యాప్తు
- ఆ కోణంలో ఒక పిసిపై ఇప్పటికే అద్దంకి పట్టణంలో పరిశీలన









**అద్దంకి, జూన్ 25, ప్రభాతవార్త**

అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసిన తరువాత ఇంతవరకు ఈ స్టేషన్‌కు పూర్తిస్థాయి సిబ్బందిని ఉన్నతాధికారులు నియమించలేదు. ఒక దశలో అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో ఒకఎస్‌హెచ్‌ఒతో పాటు, ముగ్గురు ఎస్.ఐ.లు, 7గురు ఎఎస్ఐలు, 33మంది కానిస్టేబుల్ పనిచేసారు. అయితే గత నెల రోజులుగా అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో చోటు సంఘటనలతో ఎస్‌హెచ్‌ఒతో సహా మొత్తం 6గురు సిబ్బంది విఆర్‌కి వెళ్ళారు. ఈ టౌన్ ఎస్‌హెచ్‌ఒలో ప్రస్తుతం ఇన్‌చార్జ ఎస్‌హెచ్ఒ ఆధ్వర్యంలో నడుస్తుంది. అరకొరగా వున్న సిబ్బందితో నడుస్తున్న ఈ స్టేషన్‌లో 6గురు విఆర్‌కి వెళ్ళడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఏర్పడింది. వాస్తవంగా ఎస్‌హెచ్ఒ హోదా వున్నటు వంటి స్టేషన్‌కు మొత్తం 60 మంది సిబ్బంది దాక వుండాల్సిన పరిస్థితి. అయితే అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో అందుకు బిన్నంగా సగం మంది కూడ లేని పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నది. 60 మందికి గాను ప్రస్తుతం 30మంది మాత్రమే స్టేషన్ రికార్డులలో వున్నారు. వీరిలో ఇన్‌చార్జ్ ఎస్‌హెచ్ఒ, ఇరువురు ఎస్.ఐ.లు, 7గురు ఎఎస్ఐలు, 5గురు హెడ్ కానిస్టేబుల్, 14మంది పిసిలు మాత్రమే వున్నారు. వీరందరిని వారి వారి విధుల విషయమై అంతర్గత పరిశీలనలో గమనిస్తే వాస్తవంగా ఇన్‌చార్జ్ ఎస్‌హెచ్‌ఒతో పాటు 10మంది మాత్రమే ప్రత్యక్షమైన విధులలో వున్నట్లు సమాచారం. 7 ఎఎస్ఐలకు గాను, ఒకరు ఒంగోలు కోర్టు, మరో ఇరువురు హేవే మెబైల్ విధులలో వుండగా, 4గురు జనరల్ విధులలో వున్నారు. ఇక 5 హెడ్ కానిస్టేబుల్ వుండగా, ముగ్గురు ఇతర డ్యూటీలలో వుండగా ఇరువురు మాత్రమే స్టేషన్ డ్యూటీలలో వున్నారు. మొత్తం 14మంది మాత్రమే పిసిలు వుండగా సిక్, మెటర్నటి, కోర్టు, రైటర్, కంప్యూటర్, తదితర డ్యూటీలలో 10మంది వుండగా, 4గురు మాత్రమే స్టేషన్ జనరల్ డ్యూటీలో వున్నారు. ఈ విధంగా 30మందికి గాను, 10 మంది మాత్రమే ప్రత్యక్ష విధులలో వుండగా, మిగతా వారంతా శాఖా పరమైన అంతర్గత విధులలో వున్నారు. అంటే 60 మంది ఉండాల్సిన స్టేషన్‌లో 30మంది మాత్రమే వుండగా, వీరిలో కూడ ప్రత్యక్షగా స్టేషన్ విధులలో 10మంది వుండటం వీరిపై పనిభారం అధికంగా వున్నది అనడంలో సందేహం లేదు. అద్దంకి పట్టణం పెద్ద ఎత్తున విస్తరించి వున్న నేపద్యం, దీనితోపాటు అద్దంకి పట్టణానికి సుమారు 25 నుంచి 30 గ్రామాల ప్రజలు నిత్యమూ రాకపోకలు నిర్వహిస్తుంటారు. ఇక నార్కెట్‌పల్లి - మేదరమెట్ల రహదారి, రాయలసీమ జిల్లాలనుండి తాడేపల్లి వైపు వెళ్ళె రహదారి అంటే దర్శి నుండి అద్దంకి మీదగా రేణింగవరం హేవే లింకు కలిసే ట్రాఫిక్‌తో భవానీ సెంటర్ ఎప్పుడూ రద్దీగా వుంటుంది. ఈ పరిస్థితులలో అద్దంకి పట్టణం ట్రాఫిక్ పరంగా ఎప్పుడూ రద్దీగానే వుంటుంది. అదే విధంగా పట్టణంలోని ప్రధాన వ్యాపార కూడళ్ళు, ట్రాఫిక్‌తో నిత్యమూ రాకపోకలకు అంతరాయం ఏర్పాడుతూనే వుంటుంది. ఇక నియోజకవర్గ కేంద్రంతో అధికారుల రాకపోకలు, రాజకీయ నేతలు కార్యక్రమాలు, ధర్నాలు, ఆందోళనలు, గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఇటువంటి డ్యూటీలన్నీ 10మంది సిబ్బంది మాత్రమే ఇటీవల నిర్వహించాల్సిన పరిస్థితి అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో నెలకొన్నది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి అద్దంకి ఎస్‌హెచ్‌ఒకి పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఇటీవల అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో చోటు చేసుకున్న పరిణమాల నేపద్యంలో వున్న సిబ్బందిలో ఆత్మధైర్యాన్ని నింపడంతోపాటు పూర్తి కాలపు ఎస్‌హెచ్‌ఒని నియమించాల్సిన అవశ్యకత కూడ ఎంతైనా వుంది. అద్దంకి ఎస్‌హెచ్ఒ పరిస్థితిపై జిల్లా పోలీస్ బాస్ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

### క్రమశిక్షణ చర్యలకు గురైన సిబ్బందిపై కొనసాగుతున్న అంతర్గత దర్యాప్తు

అద్దంకి ఎస్‌హెచ్ఒ నుండి వివిధ కారణాలతో క్రమ శిక్షణ చర్యలకు గురైన వారిపై అంతర్గత దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. అయితే ఒక మహిళా పిసి తాను ఎవరిపై ఫిర్యాదు చేయలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు. తాను ఫిర్యాదు చేసినట్లుగా భావించి ఒక పిసిని సస్పెండ్ చేయగా తాను కానిస్టేబుల్‌పై ఎటువంటి ఫిర్యాదు చేయలేదని, అద్దంకి ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌ఒకి, జిల్లా ఎఎస్‌పికి మహిళా పిసి ఫిర్యాదు చేసింది. దీనిపై మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు నేపద్యంలో ఆ పిసి విషయమై అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో పనిచేస్తున్న ఒక అధికారి పట్టణంలోని ఒక సచివాలయ ప్రాంతంలో పరిశీలన చేసినట్లు కూడ సమాచారం. అయితే మహిళా పిసి తనను బెదిరించి సంతకం చేయించిన విషయంపై ఫిర్యాదు చేసినానని దానిపై ఎఫ్.ఐ.ఆర్ కాపీ ఇవ్వాలని అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో అడినట్లు సమాచారం. అంటే అద్దంకి ఎస్‌హెచ్ఒ నుండి క్రమ శిక్షణకు గురై విఆర్‌లో వున్న సిబ్బంది, అధికారులపై ఉన్నతాధికారులు అంతర్గతంగా గోప్యంగా విచారణ చేస్తున్నట్లు కూడ సమాచారం. ఇటీవల అద్దంకి ఎస్‌హెచ్‌ఒలో జరిగిన పరిణమాలు, సిబ్బందిపై ఉన్నతాధికారులు తీసుకున్న క్రమ శిక్షణ చర్యల నేపద్యంలో ఈ సిబ్బందిపై పూర్తి స్థాయిలో ఏమి చర్యలు తీసుకుంటారో అనే విషయమై పలువురు ఆసక్తిగా గమనిస్తున్నారు. దాదాపు క్రమశిక్షణకు గురైన సిబ్బందిపై నాలుగు ఐదు కోణాలలో వచ్చిన విమర్శిలుపై కూడ ఎటువంటి చర్యలు వుంటాయే అని కూడ అద్దంకి పట్టణ ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తూన్నారు.

